


# ప్రజాజ్యోతి

# ఆదిలాబాద్
## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం 04-12-2025 | పేజీలు: 16


# ఆదిలాబాద్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం





- వ్యాపార కేంద్రంగా, వ్యవసా య క్షేత్రంగా అభివృద్ధి చేస్తాం
- రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతాం
- నిధులు ఇస్తా మళ్ళీ వస్తా
- యూనివర్సిటీ ఆదిలాబాద్ కు ఇస్తాం
- అది ఎక్కడ నెలకొల్పాలో మీరే నిర్ణయించుకోండి
- ఏడాదిలో ఎయిర్పోర్ట్ నిర్మాణం పూర్తి చేస్తాం
- త్వరలో చెనాక- కొరాట ప్రాజె క్టు పనులు పూర్తి చేసి సాగు భూములకు నీరు అందిస్తాం
- మహిళలను కోటీశ్వరులను చేయడమే మా లక్ష్యం
- బిఆర్ఎస్ పార్టీ ఇక భూస్థాపిత మే
- బిఆర్ఎస్ లో ఇక పైసల పం చాయితీ లే
- గ్రామాల్లో మంచి సర్పంచులను ఎన్నుకోండి
- నిధులు ఇచ్చి అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటా
- ప్రజా పాలన విజయోత్సవ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

4లో



## గ్రామపంచాయతీ ఎన్నికలను నిస్పక్షపాతంగా, ప్రశాంత వా తావరణంలో నిర్వహించాలి

- గ్రామాలను సందర్శిస్తూ ప్రజ లకు ఎన్నికలపై అవగాహన చేపట్టాలి
- క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో బందోబస్తు పటిష్టంగా ఏర్పా టు చేయాలి
- శాంతి భద్రతల, మతపరమైన సమస్యల తలెత్తకుండా చర్య లు చేపట్టాలి
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల ఎస్పీలతో రాష్ట్ర డిజిపి బి శివ ధర్ రెడ్డి సమీక్ష సమావేశం
- ఎన్నికలలో ఇబ్బందులు కలి గించే వారిని బైండోవర్ చేయాలి
- విలేజ్ పోలీస్ ఆఫీసర్ ద్వారా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి
- ముఖ్యమంత్రి పర్యటనను ఎలాంటి ఆవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినందనలు తెలంగాణ రాష్ట్ర డిజిఎ శివధర్ రెడ్డి

6లో



## రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద ఎంతమందికైనా ఆర్థిక సాయం అందిస్తాం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- సీనియర్ అధికారులతో ఇంటర్వ్యూ బోర్డును ఏర్పాటు చేస్తాం
- మెయిన్స్ కు ఎంపికైన 50 మందికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సాయం



4లో

# ఈ పార్టీ పోతే ఇంకో పార్టీ వస్తది బండారి రవి ప్రాణమేలా రావాలి?

**ఇటీవల బిఆర్ఎస్ లో చేరిన బండారు రవి ఆత్మహత్య**

**క్షణిక ఆవేశ,ఆవేదన కుటుంబాన్ని బజార్కు ఈడ్చింది**

**శోకసముద్రంలో సోమార్ పేట గ్రామం**

**ఆత్మహత్యలపై అవగాహన కల్పించాలని ప్రజల వెల్లడి**



**ఖానాపూర్ డిసెంబర్ 4( ప్రజా జ్యోతి):** స్థానిక గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలవేళ ఖానాపూర్ మండలం సోమార్పేట్ గ్రామంలో బండారు రవి ఆత్మహత్య కలచివేసింది బీసీ మహిళ రిజర్వేషన్లో బండారు రవీందర్ భార్య బండారు పుష్ప సర్పంచ్ పదవికి నామినేషన్ వేసింది. పార్టీలపరంగా గ్రామంలో నెలకొన్న చర్చలు నేపథ్యంలో సర్పంచ్ అభ్యర్థిని భర్త బండారు రవి మనస్థాపం చెంది ఆవేశంలో ఆవేదనలో గురువారం ఉదయం తన ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నా సంఘటన ఖానాపూర్ ప్రాంతాల్లో ఆవేదనకు పలువురు పార్టీల అభ్యర్థులతో పాటు పార్టీ నాయకులకు మనస్థాపానికి గురిచేసింది. మృతుడు బండారు రవి ఇటీవల టిఆర్ఎస్ పార్టీలో జాయిన్ కావడం ఎన్నికల్లో భార్యతో సర్పంచ్ పదవికి నామినేషన్ వేయించడం చక చక జరిగిపోయింది గతంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఉన్నారని పలువురు వ్యాఖ్యానించారు కేవలం పదవి కోసమే సన్నిహితులు శ్రేయోభిలాషులు బంధుమిత్రుల ప్రమేయంతో ఇతర పార్టీలో చేరగా తిరిగి అధికార కాంగ్రెస్ పార్టీకి వెళ్లాలని పలువురు సూచించినట్లు తెలిసింది దీంతో ఎటు తోచక నామినేషన్ విత్ డ్రా సమయాలు ముగిసే వరకు ఎలాంటి ఒత్తిడికి లోను కానీ మృతుడు బండారి రవి ఒకేసారి ఇలాంటి దారుణమైన నిర్ణయం ఆయన కుటుంబాన్ని బజార్ కిడ్చింది ఆత్మహత్యల వల్ల ఒరిగిందేంటి ఈ సర్పంచ్ పదవి పోతే త్వరలోనే ఎంపిటిసి,ఎంపీపీ జడ్పిటిసి,పదవులు సైతం రెడీగా ఉన్నాయి ఈ పార్టీ పోతే మరో పార్టీ వస్తది కానీ పోయిన ప్రాణం ఎలా తిరిగి వస్తుందని, కుటుంబ సభ్యుల గ్రామస్తుల, శ్రేయోభిలాషుల మిత్రుల సోకాలు ఏడుపులు ప్రతి ఒక్కరి గుండెను తడిపేసింది. రాజకీయాల కోసం రాజీ కోసం నిండు ప్రాణాలను బలిగొనడం అవివేకమని బ్రతికుంటే కదా అన్ని అనుభవించి తీరేది చనిపోతే తనకు తాను వెళ్లిపోయిన ఆయనను నమ్ముకున్న భార్య పిల్లలు బంధు వర్గాలు ఏమాయితాయో అని యువత ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు శోకసముద్రంలోనే వ్యాఖ్యానించారు. డబ్బు ధనం ధాన్యం హోదా ఆస్తులు కోల్పోవచ్చు తిరిగి సత్తా తో సమకూర్చుకోవచ్చు కానీ ప్రాణం పోతే ఇచ్చేది ఎవరు? ఒక్కసారి గుండె మీద చేయి వేసుకొని ప్రతి యువతతో పాటు మానవమాత్రులు, స్త్రీ పురుష భేదం లేకుండా ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. క్షణిక ఆవేశానికి లోను కాకుండా బ్రతికి తనను నమ్ముకున్న వాళ్ళని బ్రతికించుకుంటూ బ్రతకడమే మనిషి యొక్క జన్మ పుణ్యఫలం అని యూట్యూబ్ లతోపాటు సోషల్ మీడియా టీవీల్లో సినిమాల్లో వినూత్నమైన ప్రకటనలు ప్రవచనాలు ఇస్తున్న ఇంకా సమాజంలో మార్పు రాకపోవడం బాధాకరం. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న బండారు రవి మృతి పలువురు హృదయాలను కలచివేసిన దృశ్య ఇక ముందైనా ఎలాంటి జటిలమైన సమస్యలైన ఆత్మహత్యల జోలికి పోకుండా క్షణిక ఆవేశానికి ఆవేదనకు లోను కాకుండా ఉండి బ్రతికి తన కుటుంబాలతో పాటు సమాజంలో బ్రతుకుతూ బ్రతికిస్తూ బ్రతికి తీరాలని, కుల,మతాల, కతీతంగా ఏ గ్రంథాల్లోనైనా ఉన్న నీతిని ప్రజలు అవగతం చేసుకొని ఆత్మహత్యల నివారణకు పాటు పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పార్టీలు పదవులు హోదాలకు గ్రామాల అభివృద్ధికి తప్ప,కక్షలు కారుణ్యాలు ముఠాలు గ్రూపులు గల రాజకీయ పార్టీలను పక్కన పడేసి యువతతో పాటు పలు సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు, గ్రామాల వారిగా ఆత్మహత్య పాపం నేరం అన్న విషయాన్ని అవగతం చేసి మద్యంతర చావులను నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 4 ,( ప్రజాజ్యోతి ):** గ్రామపంచాయతీ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ఆమె మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఉపసర్పంచ్ ఎన్నికల ఎన్నిక పారదర్శంగా జరపాలన్నారు. ఇప్పటివరకు పూర్తి చేసిన నామినేషన్ల ప్రక్రియ, ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు సభ్యుల వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు అందరికీ శిక్షణను పూర్తి చేయాలని చెప్పారు.



ఎన్నికల విధులు నిర్వహించే అధికారులందరూ పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో నామినేషన్ ప్రక్రియకు ఎటువంటి ఇబ్బందులు కలుగలేదని పేర్కొన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్వో స్టేజ్ 2 జోనల్ అధికారులు వెంటనే పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రోడ్డు మార్గాలను పరిశీలించాలని వివరించారు. నిర్దేశించిన జాబితా ప్రకారం పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయో లేదో చూడాలని చెప్పారు. సిబ్బంది, ఎన్నికల సామాగ్రి తరలింపునకు అనువైన వాహనాలను వెంటనే సమకూర్చాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంక్షేమ శాఖకు సంబంధించి, అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక వారోత్సవాల గోడ ప్రజలను కలెక్టర్, అధికారులు కలిసి ఆవిష్కరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఏఎస్పీ ఉపేంద్రా రెడ్డి, డిపిఓ శ్రీనివాస్, జెడ్పీ సీఈవో శంకర్, డీఈవో భోజన్న, డీఆర్డీవో విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దత్త జయంతి వేడుకలు

**దత్తాత్రేయ ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**నిర్మల్, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి):** దత్త జయంతి సందర్భంగా సారంగాపూర్ మండలంలోని ప్యారామూర్, మలక్ చించొలి గ్రామాల్లోని దత్తాత్రేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి . అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, మండల అధ్యక్షులు నరేష్ తో పాటు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బండారి రవీందర్ ఆత్మహత్యపై

## బండారి రవీందర్ ఆత్మహత్యపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకుల సిఐ కి ఫిర్యాదు



**ఖానాపూర్ డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలం సోమార్ పేట్ కు చెందిన సీనియర్ నాయకులు,సోమర్ పేట్ గ్రామ సర్పంచ్ అభ్యర్థినీ భర్త బండారి రవీందర్ ఆత్మహత్యకు దారితీసిన పరిణామాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, నిజానిజాలు వెలికి తీసి, ఈ ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఖానాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖానాపూర్ పోలీస్ స్టేషన్లో సీఐ అజయ్ కుమార్ కుఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రవీందర్ మరణం తీవ్రంగా కలచివేసిందని రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు ఒత్తిడులు, బెదిరింపులు చర్యలకు పాల్పడి రవీందర్ ఆత్మహత్యకు ప్రేరేపించాయని ఫిర్యాదులో పేర్కొన్నారు విషయంపై పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజా గంగన్న, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సక్కరం శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు గౌరీకర్ రాజు. నాయకులు ఉప్పు సాయిరాం సల్ల చంద్రహాస్ సతీష్ మహిపాల్. తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవతలను దూషిస్తూ మాట్లాడిన ముఖ్యమంత్రి



**నిర్మల్, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి):** నిర్మల్ పట్టణానికి చెందిన గంగోని శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో 50 మంది అయ్యప్ప స్వాములు శబరిమలకు పాదయాత్రగా బయలుదేరారు. ప్రస్తుతం ఈ బృందం తమిళనాడు రాష్ట్రంలో పాదయాత్ర కొనసాగిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవతలను అవమానపరిచేలా మాట్లాడటం బాధాకరంగా ఉందని, ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ప్రజలను రెచ్చగొట్టేలా ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోని హిందూ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు

# దత్తాత్రేయ స్వామి- 3 శిరస్సులు, 6 చేతుల వెనుక ఉన్న ఆధ్యాత్మిక గాథ!

**మామడ డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి):** బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల అంశాలతో జన్మించిన దైవం దత్తాత్రేయ స్వామి గురుతత్వం, దైవత్వం మేలు కలయిక దత్తాత్రేయ స్వరూపం. త్రిమూర్తుల అవతార స్వరూపం దత్తాత్రేయుని ఆరాధిస్తే ఇటు గురువును, అటు దైవాన్ని ఇద్దరినీ ఆరాధించినట్లే! దత్తాత్రేయుని జన్మ మాత్రమే కాదు ఆయన జీవితం కూడా అపురూపమైనది. దత్తాత్రేయ స్వరూపం మామూలు స్వరూపం కాదు. అది సచ్చిదానంద స్వరూపం. మార్గశిర పౌర్ణమి శ్రీదత్త జయంతి సందర్భంగా దత్త జయంతి ఎప్పుడు? ఆరోజు దత్తాత్రేయుని ఎలా పూజించాలి? అనే విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

### శ్రీ దత్త జయంతి ఎప్పుడు?

ప్రతి సంవత్సరం మార్గశిర శుద్ధ పౌర్ణమిని దత్తాత్రేయ జయంతిగా జరుపుకుంటాం. ఈ ఏడాది డిసెంబర్ 4, గురువారం మార్గశిర శుద్ధ పౌర్ణమి రోజును దత్తాత్రేయ జయంతిగా జరుపుకోవాలని పంచాంగకర్తలు సూచిస్తున్నారు. ఈసారి గురువారం దత్తజయంతి రావడం మరింత శుభకరమని పండితులు చెబుతున్నారు.

### ఎవరీ దత్తాత్రేయుడు?

బ్రహ్మ విష్ణు మహేశ్వరుల అంశలతో అవతరించిన దివ్యమూర్తి దత్తాత్రేయుడు. తపఃశక్తికి ప్రతీక అయిన అత్రిమహర్షికి, అసూయకు తావులేని సాధ్వీమణి అనసూయ దంపతుల వర పుత్రుడు దత్తాత్రేయుడు.

### విశ్వగురువు

దత్తుడు బాల్యం నుంచే అనేక లీలలు ప్రదర్శిస్తూ, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదిస్తూ, ఎందరో మహర్షులకు యోగ విద్య నేర్పించే విశ్వ గురువయ్యాడు. తన తల్లి అనసూయకు ఆత్మజ్ఞానాన్ని బోధించి ఆమె జన్మను చరితార్థం చేసాడు. ధర్మబద్ధంగా జీవిస్తూ, తన భక్తుల లౌకిక పరమైన కోరికలు తీరుస్తూనే వారిని యోగ మార్గంలో పయనించేలా చేసిన విశ్వగురువు దత్తాత్రేయుడు. సహ్యాద్రి పర్వత గుహల్లో తపస్సు ఆచరించి లోకానికి



తపస్సు, ఆధ్యాత్మిక సాధనాల ప్రాధాన్యాన్ని తెలియజేసాడు.

### సచ్చిదానంద రూపం

దత్తాత్రేయ స్వరూపం అపురూపమైనది. మూడు శిరస్సులు, ఆరు చేతులతో భిక్షుక రూపంలో దర్శనమిచ్చే దత్తాత్రేయుని స్వరూపాన్ని దర్శిస్తే చాలు అజ్ఞానం, అహంకారం పటాపంచలై పోతాయని విశ్వాసం. ఎప్పుడూ ఔదుంబర అంటే మేడి చెట్టు నీడలో ఉండే దత్తాత్రేయుడు మానవులలో మేడిపండు తత్వాన్ని తెలియజేసే జ్ఞానమూర్తి.

### ఎందరికో ఆత్మజ్ఞాన బోధ

దత్తాత్రేయ స్వామి కేవలం మానవులకు మాత్రమే గురువు కాదు. దేవతలకు, ఋషులకు జ్ఞానబోధ చేసిన అవతారపురుషుడు. ఒకసారి చతుర్ముఖ బ్రహ్మ వేదాలను మరచిపోతే దత్తుడే ఆయనకు వేద బోధ చేసినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. అలాగే కార్త వీర్యార్జునుడు దత్తాత్రేయ స్వామి అనుగ్రహం కోసం తపస్సు చేసి వెయ్యి చేతులు, నిత్య యవ్వనాన్ని వరంగా పొందినట్లుగా పురాణాల ద్వారా తెలుస్తోంది. అలాగే భక్త ప్రహ్లాదునికి ముని రూపంలో ఆత్మజ్ఞానాన్ని బోధించిన విశ్వగురువు దత్తాత్రేయుడు. ప్రముఖ వాగ్గేయకారుడు అన్నమయ్య కూడా తిరుమల వేంకటేశ్వరస్వామిలో దత్తాత్రేయుని దర్శించి కీర్తించినట్లుగా మనకు తెలుస్తోంది.

# ఆహ్లాదం.., ఆధ్యాత్మికం.. , ఆనందం..

**మామడ డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి)** ప్రతిరోజు పాటించవలసిన కనీస నియమాలు:

నిద్ర లేవగానే అరచేతులు చూచుకుంటూ:-
కరాగ్రే వసతే లక్ష్మి కర మద్యే సరస్వతి
కరమూలేతూ గోవిందా ప్రభాతే కర దర్శనం!!
పడకపై నుంచి భూమిపై కాలు పెట్టుటకు ముందుగా:-
సముద్ర వసనే దేవి పర్వతస్తన మండలే!
విష్ణుపత్ని నమస్తుభ్యం, పాదస్పర్శం క్షమస్వయే!!
స్నానము చేయుటకు ముందుగా:-
గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతి!
నర్మదీ సింధు కావేరి జలే స్మిన్ సన్నిధి మ్ కురు !!
సూర్య నమస్కారం:
ఆదిదేవా నమస్తుభ్యం ప్రసీదా మామ భాస్కర !
దివాకర నమస్తుభ్యం ప్రభాకర నమోస్తుతే!!
బొట్టు పెట్టుకొనుట :
చందనంచ మహా పుణ్యం , పవిత్రం పాపనాశనం!
ఆపదా మహా రేన్ నిత్యం, లక్ష్మీర్ వర్ధతి సంపదాయ్!!
భగవంతుని దగ్గర దీపం వెలిగించుట:
శుభం కరోత కళ్యాణ మారోగ్యం , ధన సంపద,
శత్రుబుద్ధి వినాశాయ దీపజ్యోతి నమోస్తుతే!!
ఇష్టదైవ ప్రార్థన:
గురు మంత్రోపదేశ జపము
తులసి చెట్టు దర్శన సమయమున:
యన్మూలే సర్వ తీర్థాని యన్మధ్యే సర్వదేవతాః యదగ్రే సర్వ వేదాశ్చ తులసీం త్వాం నమామ్యహం!!
రావి (అశ్వత్థ) వృక్ష దర్శన సమయమున:-
మూలతో బ్రహ్మ రూపాయ మధ్యతో విష్ణు రూపిణే . అగ్రతః శివ రూపాయ వృక్ష రాజాయతే నమః
భోజనానికి ముందుగా :-
అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహ మాశ్రితః ప్రాణాపాన సమాయుక్తః పచామ్యన్నం చతుర్విధం!!
సంధ్యా దీప దర్శన సమయాన :-
దీపం జ్యోతిః పరబ్రహ్మ, దీపం సర్వతమోపహరం దీపేన సాధ్యతే సర్వం, సంధ్యా దీపం నమోస్తుతే!!
రాత్రి నిద్రించుటకు ముందు :-
కృష్ణాయ వాసుదేవాయ హరతే పరమాత్మనే! ప్రణితక్లేశ నాశాయ గోవిందాయ నమోనమః రామ స్కంధ హనుమంతం, వైన తేయం వృకోదరం! శయేనే యః స్మరేన్నత్యం దు స్వప్న స్తస్య నశ్యతి!!
ప్రదక్షణ శబ్ద అర్థము
'ప్ర' అను అక్షరము - సర్వ భయములను పోగొట్టును.
'ద' అను అక్షరము - మోక్షమును ప్రాప్తింప జేయును.



# ఖానాపూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత

**ఖానాపూర్ డిసెంబర్ 4( ప్రజా జ్యోతి ):** ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ డిప్యూటీ గవర్నర్ మహజన్ జితేందర్ సూచన మేరకు ఖానాపూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు మహజన్ జలంధర్ గుప్తా సహకారంతో పట్టణం లో గల "మానసిక వికలాంగుల భవిత కేంద్రం" లో వికలాంగులకు నోట్ బుక్స్, పెన్నులు, బిస్కెట్లు పండ్లు గురువారం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు చిటికేసి రవీందర్, ప్రధాన కార్యదర్శి చిటికేసి సతీష్ కుమార్, కోశాధికారి కూరగాయల సతీష్ కుమార్ మండల విద్యాధికారిణి సంధ్య ముథోల్ ఎల్విస్ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ఇంచార్జ్ సాయన్న, భవిత కేంద్రం ఇంచార్జ్ లక్ష్మి, శంకర్ రవికాంత్, ప్రవీణ్, సరిత, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి సభకు తరలి వెళ్ళిన కాంగ్రెస్ నాయకులు



**లక్ష్మణ చాంద, డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి) :** సీఎం రేవంత్ రెడ్డి గురువారం రోజున ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్న కారణంగా అన్ని నియోజకవర్గాల నుండి ఆయా మండలాల నుండి కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జరిగే సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ సలహాదారుడు పి. సుదర్శన్ రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, గాజుల రవికుమార్, కొట్టెం శంకర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సమ్మెట రవి, సిరిపురం నాగేష్, అస్గర్, వినేష్,బిర్కుల నర్సయ్య, గంగయ్య తదితరులు ఉన్నారు.

# శిఖర్ కైలాస్ టేకిడి వార్షికోత్సవాలు

**బోథ్, డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని నిగిని గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మహారాష్ట్ర సరిహద్దులో కొలువైన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శిఖర్ కైలాస్ టేక్డి ఆలయ వార్షికోత్సవ మహా ఉత్సవాలను ఈనెల ఐదు నుండి 9 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొన్నారు. కావున పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# ఆదిలాబాద్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం








**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 4, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లాను వ్యాపార కేంద్రంగా, వ్యవసాయ క్షేత్రంగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆ దర్శంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుము ల రేవంత్ రెడ్డి అన్నారు. గురు వారం ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలోని ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన విజయోత్సవ సభలో జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర కా ర్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు సుదర్శన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆదిలాబాద్ శాస నసభ్యులు పాయల్ శంకర్, బెల్లంపల్లి శాసనసభ్యులు గ డ్డం వినోద్, ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు ఇతర ప్ర జా ప్రతినిధులతో కలిసి పలు అభివృద్ధి పనులకు శిలాఫలకా లను ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా ఏర్పాటుచేసిన బహి రంగ సభలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడు తూ నాలుగు కోట్ల ప్రజల సంక్షే మానికి ప్రభుత్వం అన్ని చర్య లు తీసుకుంటుందని తెలిపా రు. పేద ప్రజల ఆశీస్సులతో ఎ న్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, త్వర లో హైదరాబాద్ లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల ను ఆహ్వానిస్తున్నామని తెలి పారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి పక్షాలను సైతం కలుపుకుని ప్ర జల సంక్షేమానికి కృషి చేస్తామ ని తెలిపారు. ఆదిలాబాద్ జి ల్లాలో 700 ఎకరాలలో ఎయిర్ పోర్టు ఏర్పాటు కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో భూసేకరణకు జీ వో జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఎయిర్ పోర్ట్ కొరకు భూమి కేటాయిస్తే కేంద్ర ప్రభు త్వం అవసరమైన అనుమతు లు, నిధులు మంజూరు చేసేం దుకు అంగీకరించిందని, సంవ త్సరం లోగా ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్ పనులను ప్రారం భించి ఎయిర్ బస్సులను నడి పిస్తామని తెలిపారు. ప్రభు త్వం ప్రజాపాలన చేస్తుందని, కొమురం భీమ్, రాంజీ గోండు స్ఫూర్తితో ఇంద్రవెల్లి అమరుల స్తూపాన్ని పర్యాటక కేంద్రంగా ప్రకటించడమే కాకుండా అమ రుల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి, నష్టపరి హారం అందించడానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. రా బోవు 2 నెలలలో ప్రత్యేకమైన ప్రణాళికలు తీసుకొని ఇక్కడికే వచ్చి, ఉమ్మడి ఆదిలాబాద్ జి ల్లాలో నెలకొన్న సమస్యలపై అధికారులను, ప్రజా ప్రతినిధు లను ఒకచోట చేర్చి నివేదికలు స్వీకరించి పరిష్కారం దిశగా చ ర్యలు తీసుకుంటామని తెలిపా రు. గతంలో తుమ్మిడిహెట్టి నుండి చేవెళ్ల వరకు 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందిం చేందుకు 38 వేల 500 కోట్ల రూపాయలతో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు ని ర్మాణానికి అంచనా కొరకు టెం డర్లు పిలవడం జరిగిందని, వ్యవసాయ భూములకు గోదా వరి నీటి అందించేందుకు చర్య లు తీసుకుంటున్నామని తెలి పారు. ఈ ప్రాంతంలోని అపార మైన సున్నపు గనులను విని యోగించుకుని సిమెంటు కర్మా గారాలను నెలకొల్పి స్థానిక ని రుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేం దుకు చర్యలు తీసుకుంటామ ని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూ ల్స్, అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లు, ప్రభుత్వ వైద్య కళా శాలల ద్వారా విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించ డం జరుగుతుందని, ఖమ్మం లో డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరిట ఎర్త్ సైన్సెస్ యూని వ ర్సిటీ మంజూరు చేసి పనులు ప్రారంభించామని, ఆదిలాబాద్ లో విశ్వవిద్యాలయం ఏర్పాటు కు ప్రభుత్వం బాధ్యత తీసు కుంటుందని తెలిపారు. ప్రభు త్వం అధికారం చేపట్టిన మొద టి రోజు నుండి భర్తీ చేసేందుకు కృషి చేసి 61 వేల మంది నిరు ద్యోగులకు ఎల్.బి. స్టేడియం లో ప్రజల సాక్షిగా నియామక పత్రాలను అందించడం జరిగిం దని తెలిపారు. పారదర్శకంగా పరీక్షల నిర్వహించి 562 మం ది గ్రూప్ 1 అధికారులను ని యమించామని, గ్రూప్ 2లో 785 మందికి, పోలీస్, వైద్య శాఖ తో పాటు ఇతర శాఖల లో ఉద్యోగాలు కల్పించి తెలం గాణ పునర్నిర్మాణంలో యువ తను భాగస్వామ్యులను చేయ డం జరిగిందని తెలిపారు. రా బోవు రోజులలో మరో 40 వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసు కుంటామని, తెలంగాణ యువ త అధికారులుగా, ఉద్యోగులు గా తెలంగాణ పునర్నిర్మాణం లో పాలు పంచుకోవాలని తె లిపారు. తెలంగాణ ఆడబిడ్డ లకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించి 2 సంవత్స రాల కాలంలో 8 వేల 100 కో ట్ల రూపాయలు ప్రభుత్వం చె ల్లించిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ఆడబిడ్డ లను 1 వేయి బస్సులకు య జమానులను చేసామని, సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చే శామని, పెట్రోల్ బంకుల నిర్వా హణకు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాలలోని ఆడబిడ్డలను అన్ని వ్యాపార రంగాలలో ప్రో త్సహించి ఆర్థిక అభివృద్ధి సా ధించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఆడబిడ్డలకు చీర సారె పెట్టే తెలంగాణ సాంప్ర దాయాన్ని కొనసాగిస్తూ గ్రామీ ణ ప్రాంతాలలో 65 లక్షల మం ది ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీ రలను అందించడం జరిగింద ని, మార్చి-2026 నెలలో ము న్సిపాలిటీలలోని మహిళలకు అందించడం జరుగుతుందని తెలిపారు. కోటి మంది ఆడబి డ్డలను కోటీశ్వరులను చేసేం దుకు కృషి చేస్తామని, కుటుం బ మర్యాదను నిలబెట్టే విధం గా ఆడబిడ్డలను ఇంటి యజ మానులను చేశామని తెలిపా రు. దేశంలోనే వరి పంట మొద టి స్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలబడిందని, రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తున్నామని, సన్నరకం వడ్ల కు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తు న్నామని తెలిపారు. చౌక ధర ల దుకాణాల ద్వారా రేషన్ కా ర్డుదారులకు సన్నబియ్యం అం దించడం జరుగుతుందని, రా ష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మంది ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంతో భోజనం చేస్తు న్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇక టిఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని అందులో ఇక ఏమీ లేదని అనేక దోపిడీలు చేసి దోచుకున్న సొమ్మును పంచుకునేందుకు కొట్లాటలు చేసుకుంటున్నారని ప్రతిరోజు ఆ పార్టీలో పైసల పం చాయితీలే తప్ప ఏమి లేదని ఆరోపించారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో యువత రాజకీయం వైపు వెళ్ళవద్దని భవిష్యత్తును ఆలో చించి మంచిగా చదువుకొని ఉన్నతులుగా ఎదగాలని, ఉ న్నత ఉద్యోగాలకు సిద్ధం కా వాలని సూచించారు. గ్రామా లలో మంచి సర్పంచు లను ప్రజలు ఎన్ను కోవాలని గ్రా మాలకు నిధులు ఇచ్చి అభి వృద్ధి చేసే బాధ్యత తాను తీ సుకుంటానని అన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణా రావు మాట్లాడుతూ పేదల పక్షపాతి అయిన ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చే స్తుందని తెలిపారు. పేద విద్యా ర్థులు ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా నాణ్యమైన విద్య ను అందించేందుకు 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల లను ఏర్పాటు చేసి విద్యను అందించేందుకు చర్యలు తీసు కోవడం జరుగుతుందని తెలి పారు. రైతు సంక్షేమంలో భా గంగా గత సంవత్సరం పంట నష్టపోయిన రైతులకు ఎకరా నికి 10 వేల రూపాయల చొ ప్పున నష్టపరిహారం అందించ డం జరిగిందని, ఈ సంవత్స రం జరిగిన నష్టంపై చర్యలు తీ సుకుని రైతు సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. రైజిం గ్ తెలంగాణ 2047 కార్యక్ర మంలో భాగంగా రాష్ట్రంలోని ప్రజలందరి సమస్యల పరిష్కా రానికి దూర దృష్టితో ప్రణాళిక రూపొందించి రాష్ట్రంలో లక్షలా ది కోట్ల రూపాయల పెట్టుబడు లతో పెద్ద ఎత్తున చర్యలు తీ సుకోవడం జరుగుతుందని తె లిపారు. ఆదిలాబాద్ పార్ల మెంటు సభ్యులు గోడం నగేష్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో వందల కోట్ల రూపా యలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిం దని తెలిపారు. జిల్లా సామాజి క, భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా నెలకొన్న సమస్యలను పరిష్క రించాలని తెలిపారు. ఆదిలా బాద్ శాసనసభ్యులు పాయల శంకర్ మాట్లాడుతూ జిల్లాలో 700 ఎకరాలలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు భూ సేకరణ జి. ఓ. జారీ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుతో జిల్లాలోని విద్యార్థులకు సకల సదుపా యాలతో కూడిన నాణ్యమైన విద్య అందుతుందని తెలిపా రు. పొలంబాట కార్యక్రమంలో భాగంగా 40 కోట్ల రూపాయలు మంజూరు చేసి ఆదిలాబాద్ నుండి కార్యక్రమాన్ని ప్రారంభిం చాలని, రైతులు తమ పొలాల కు వెళ్లే విధంగా సౌకర్యాలు క ల్పించాలని కోరారు. 30 సంవ త్సరాలుగా జిల్లాలో మూసి ఉ న్న సిమెంట్ ఫ్యాక్టరీని పనరుద్ధ రించాలని, నిరుద్యోగ యువ తకు ఉపాధి కోసం తెరవాలని, కోర్టా -చనాక ప్రాజెక్ట్ పనులు 95 శాతం పూర్తయ్యాయని, మిగిలిన భూసేకరణ పనులు పూర్తి చేస్తే దాదాపు 65 వేల ఎ కరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఆది లాబాద్ పట్టణంలోని కొము రంభీం ఆదివాసీ కాలనీలో గు డిసెలలో నివసిస్తున్న 2 వేల కుటుంబాల వారికి పట్టాలు ఇ వ్వాలని, జైనథ్ లోని లక్ష్మీ నా రాయణ ఆలయం, బేల మం డలంలో సదల్పూర్ లో బైరాన్ దేవ్ శివుని ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు జారీ చేయాల ని, రైతులను ఆదుకోవాలని, జొన్న పంటను కొనుగోలు చే యాలని కోరారు. సి ఎస్ ఆర్ నిధుల ద్వారా అదిలాబాద్ మున్సిపల్ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో ఇండియన్ ఆయి ల్ పెట్రోల్ బంక్, కలెక్టరేట్ భ వన సమీపంలో విద్యుత్ సబ్ స్టేషన్, పోలీస్ గృహ సము దాయం, యంగ్ ఇండియా ఇం టిగ్రేటెడ్ స్కూల్ అభివృద్ధి ప నులకు సిఎం శిలాఫలకాలు ఆవిష్కరించారు. అనంతరం పట్టణ మహిళా సమాఖ్య - 160 స్వయం సహాయక సం ఘాలకు 19 కోట్ల 69 లక్షల 33 వేల రూపాయల బ్యాంకు రు ణం చెక్కును అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆ యిల్ ప్రతినిధి పూర్ణ చందర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 4, (ప్రజా జ్యోతి):** ప్రజాపాలన–ప్రజా విజయోత్స వాలు కార్యక్రమంలో పాల్గొన డానికి ఆదిలాబాదు పట్ట ణానికి చేరుకున్న రాష్ట్ర ము ఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం లభించింది. స్థానిక ప్రజాప్రతినిధులు అధి కారులు కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఘనంగా స్వాగతం పలికారు. సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 12:50 కు అదిలాబాద్ కు రావాల్సి ఉండగా ఆలస్యంగా 3:30 గంటలకు అదిలాబాద్ కు చేరుకున్నారు. స్థానిక ఏయిర్పో ర్ట్ గ్రౌండ్ లో హెలిపాడ్ ను ఏ ర్పాటు చేశారు. సీఎం చేరుకో గానే హెలిపాడ్ వద్దకు పెద్ద ఎత్తున నాయకులు, ప్రజా ప్ర తినిధులు, మంత్రులు, అధి కారులు పుష్ప గుచ్చాలు అం దజేస్తూ శాలువాలు కప్పు తూ స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో స్థానిక శాసన సభ్యులు పాయల్ శంకర్, రా ష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణా రావు, వివేక్ వెంకటస్వామి, ప్ర భుత్వ సలహాదారులు సుదర్శ న్ రెడ్డి, ఎంపి నగేష్, ఎమ్మెల్యే లు వెడ్మ బొజ్జు పటేల్, గడ్డం వినోద్, ప్రజా ప్రతినిధులు, అధి కారులు, నాయకులు తదితరు లు ఉన్నారు.

**పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు**

ఆదిలాబాద్ కు సీఎం రేవంత్ రెడ్డి వచ్చిన సందర్భంగా ఇందిరా ప్రియదర్శిని స్టేడియం లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన అనుభవించారు. రూ. 26 0.45 కోట్లతో ఆదిలా బాదు పట్టణంలో పలు అభి వృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

**శంఖుస్థాపన వివరాలు**




రూ. 18.70 కోట్లతో ఆదిలాబా ద్ మున్సిపాలిటీ పరిధిలోని 49 వార్డుల సమగ్ర అభివృద్ధి కోసం శంకుస్థాపన.రూ. 1.75 కోట్ల పెట్టుబడితో ఇందిరా మ హిళా శక్తి క్రింద స్వయం సహా యక మహిళా సంఘాలతో పెట్రోల్ బంక్ స్థాపనకు శంకు స్థాపన. రూ.19.69 కోట్లుతో 160 స్వయం సహాయక సం ఘాలకు రుణాల మంజూరు. రూ.200 కోట్లతో పట్టణ పరిధి లో యంగ్ ఇండియా ఇంటి గ్రే టెడ్ రెసిడెన్షియల్ స్కూల్ (%××=ా%) కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన. రూ2 కోట్లతో మ హాలక్ష్మి వాడ విద్యానగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణం, ఆ ధునికీకరణ కు శంకుస్థాపన చేశారు. పట్టణ భద్రతను మ రింత బలోపేతం చేసి, శాం తి%-%భద్రతల పరిరక్షణను అ త్యున్నత స్థాయిలో కొనసాగిం చేందుకు తెలంగాణ ప్రభుత్వం సంకల్పబద్ధంగా పలు నిర్ణయా లు తీసుకుంది. ఆదిలాబాద్ పట్టణంలోని సంజయ్ నగర్ ప్రాంతంలో రూ.11.93 కోట్లతో 18 పోలీస్ క్వార్టర్స్, 2.6 కోట్ల తో 3 ఇంటెలిజెన్స్ విభాగం క్వార్టర్స్, 2 కోట్లతో భరోసా కేంద్రం ప్రారంభం చేశారు. పట్ట ణ అభివృద్ధికి, పరిశ్రమల పు రోగతికి, ప్రజల దైనందిన జీవ న విధానానికి అత్యంత కీలక మైన అంశం స్థిరమైన,నిరంతర విద్యుత్ సరఫరా.



## సీఎం రాక సందర్భంగా అక్రమ అరెస్టులు దుర్మార్గం

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 4, (ప్రజా జ్యోతి):** సీఎం రాక సందర్భంగా అక్రమ అరెస్టులను సిపిఐ ఎంఎల్ మా స్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ స భ్యులు జగన్ సింగ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా జగన్ సింగ్ మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పథకాలు ప్రా రంభం చేయడానికి రాష్ట్ర ము ఖ్యమంత్రి రావడం సందర్భం గా పోలీసులు అరెస్టు చేయ డం దుర్మార్గమని ఆయన ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఒక మంచి పని చేస్తున్న సందర్భంగా దు ర్మార్గంగా అరెస్టులు చేయడం బాగాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్ర భుత్వానికి ఎందుకంత భయం అని ఆయన ప్రశ్నించారు. జి ల్లాలో ఉన్న పార్టీ విద్యార్థి నా యకులను ఉద్యమకారులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తు న్నామన్నారు. వెంటనే వారిని విడిచి పెట్టాలని డిమాండ్ చేశారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజా పాలన విజ యోత్సవ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి వస్తున్న నేపథ్యం లో తెల్ల వారుజామున 5,00, గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వం, పోలీస్ అధికారులు ఆక్రమంగా అరెస్టు చేసిన తు డుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కో డప నగేష్, సలాం వరుణ్ వి ద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, పేందూర్ దీపక్ తదితర నాయకులను భేష రతుగా విడుదల చేయాలనీ, వారిపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి వారిని విడు దల చేయాలని ఆదివాసి హ క్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పోలీస్ అధికారు లకు విజ్ఞప్తి చేశారు.

## 2300 మెగావాట్ల సోలార్, థర్మల్ ప్రాజెక్టుల నిర్మాణానికి రాజస్థాన్ క్యాబినెట్ ఆమోదం



**మంచిర్యాల ,04,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** సింగరేణి సంస్థతో కలిసి రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ 2,300 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ల (1500 మెగావాట్ల సోలార్, 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ల) నిర్మాణానికి రాజస్థాన్ ప్రభుత్వ క్యాబినేట్ ఇటీవల ఆమోదం తెలిపిందని రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి హీరాలాల్ నగర్ గురువారం తెలిపారు. హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో ఆయన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు తో గురువారం కలిసి ఈ మేరకు ఒక లేఖను అందించి ఉమ్మడి విద్యుత్ ప్రాజెక్టులపై చర్చించారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ తో కలిసి తమ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ వారు 1,500 మెగావాట్ల సోలార్ విద్యుత్తు, 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు ఉత్పాదన కోసం ఒప్పందం కుదుర్చు కున్నారని, దీనికి తమ రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ అనుమతి మంజూరు చేసిందన్నారు. రెండు రాష్ట్రాల విద్యుత్ అవసరాలకు ఈ కొత్త ప్రాజెక్టులు ఎంతో దోహదపడనున్నా యని, కనుక వీటిని త్వరగా పూర్తి చేయాలన్న ఉద్దేశంతో తమ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదాన్ని వెంటనే మంజూరు చేసిందన్నారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా తొలిసారిగా ఇతర రాష్ట్రమైన రాజస్థాన్ ఒప్పందం కుదుర్చు కుందని ఈ తరహా లో ఇతర రాష్ట్రాలతో కూడా గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు సన్నా హాలు జరుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ కాలూరామ్, ప్రమోద్ శర్మ, సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడీ చిరంజీవి, జీఎం (కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమాలు ఆగవు



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 4,( ప్రజా జ్యోతి):** అక్రమ అరెస్టులు అ ప్రజాస్వా మికమని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పుర్క బాపు రావ్ అన్నారు.వెంటనే అరెస్ట్ చేసిన తుడుం దెబ్బ నాయ కులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఆదివాసి హక్కుల పోరాట సమితి తు డుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పుర్క బాపురావు మాట్లాడు తూ ఉమ్మడి ఆదిలాబాద్ జి ల్లాలో అనేక సమస్యలు ఉ న్నాయని, దత్తత తీసుకుంటా మని అనేక హామీలు ఇచ్చి ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వస్తున్న సందర్భంగా హా మీ లు నిలబెట్టు కోవాలనే ప్ర శ్నించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ ఇచ్చిన హామీ లను నిలబెట్టుకోవాలని ప్రశ్నించిన తుడుం దెబ్బ నాయకుల ను పోలీసులు అక్రమ అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలిం చడం అప్రజాస్వామికమని అన్నారు. ఈ అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికి వ్యతిరేక మై నవి అని అన్నారు. ప్రజలు తమ సమస్యలను వ్యక్తీ కరించ డానికి, నిరసన తెలపడానికి లేదా ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడానికి ప్రయత్నించి న ప్పుడు వారిని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమే అవుతుంది అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు తమ అభి ప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తీక రించే హక్కు ఉంటుందని, కాబ ట్టి అక్రమ అరెస్టులు ఆ హక్కు లను హరించడమే అవుతుందన్నారు. నిరసనల అణచివేత నిర సనలను అణచివేయడానికి ప్ర భుత్వాలు ఉపయోగించే ఒక మార్గంగా భావించబడుతుంది అని అన్నారు. ఇప్పటికైనా తె లంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆది వాసులకు ఇచ్చినటువంటి హామీలు సమస్యలు పరిష్క రించే విధంగా చూడాలని తె లంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆదివాసుల తర పున వేడుకున్నారు.

## రెండేళ్ల ప్రజా పాలన ప్రతిఫలయ ప్రజా విజయోత్సవ సభ సుగుణక్క

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 04 ప్రజా జ్యోతి:** తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ఆవిర్భవించి రెండేళ్లు పూర్తైన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన అతిథిగా నిర్వహించిన ప్రజా పాలన%-%ప్రజా విజయోత్సవ సభ కు విస్తృత ప్రజాదరణ లభించింది. సభను విజయవంతం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకం మరోసారి స్పష్టమైందని నేతలు అభిప్రాయపడ్డారు. పారదర్శక పాలన, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తూ ప్రతి ఇంటి దాకా చేరువవుతున్న కాంగ్రెస్



ప్రభుత్వం నిజమైన ప్రజా పాలన ఎలా ఉండాలో చూపిస్తున్నదని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కొమురం భీమ్%-%ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పేర్కొన్నారు. సభ విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి నాయకుడు, కార్యకర్త, ప్రజలకు ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

# ప్రస్తుతం అమలులో ఉన్న గ్రాట్యూటీ పరిమితిని 20 లక్షల నుంచి 25 లక్షలకు పెంచి వెంటనే అమలు చేయాలి

**ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ ఎస్.క్యూ. జామా**

**కోల్ ఇండియా చైర్మన్ కు లేఖ**



మంచిర్యాల ,04,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) : కోల్ ఇండియా అనుబంధ సంస్థలలో అలాగే సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు ప్రస్తుతం అమలులో ఉన్న గ్రాట్యూటీ పరిమితిని 20 లక్షల నుంచి 25 లక్షలకు పెంచి వెంటనే అమలు చేయాలని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ ఎస్.క్యూ. జామా కోరారు . ఈ మేరకు గురువారం కోల్ ఇండియా చైర్మన్ లేఖ రాసి కోరారు. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎస్ ఏ ఐ ఎల్ ) లో 30, అక్టోబర్, 2025న కుదిరిన ఒప్పందం ప్రకారం, ఎగ్జిక్యూటివ్ మరియు నాన్-ఎగ్జిక్యూటివ్ రెగ్యులర్ ఉద్యోగులకు గ్రాట్యూటీ పరిమితిని 20 లక్షల నుంచి 25 లక్షలకు పెంచి 1,అక్టోబర్ ,2025 నుంచే అమలు చేస్తున్నదన్నారు .కోల్ ఇండియా మరియు సింగరేణి సంస్థల ఆర్థిక స్థిరత్వం, మొత్తం ప్రొఫైల్ ఎస్ ఏ ఐ ఎల్ కన్నా మెరుగ్గా ఉన్నందున, బొగ్గు గని కార్మికుల పని పరిస్థితులు మరింత కఠినమైనవిగా ఉండడం వల్ల, ఇదే ప్రమాణాన్ని సి ఐ ఎల్ అనుబంధ సంస్థలు మరియు సింగరేణి సంస్థలో కూడా అనుసరించడం న్యాయం, అవసరమని యస్ క్యూ జామా అన్నారు. అందువల్ల, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ నమూనాను ఆధారంగా తీసుకుని, కోల్ ఇండియా సంస్థల్లో అలాగే సింగరేణి లో గ్రాట్యూటీ పరిమితిని పెంచి తక్షణం అమలు చేయాలని యాజమాన్యాలను ఆయన లేఖ ద్వారా కోరారు. సింగరేణి లో కూడా అమలు చేయాలి : ఐఎన్టియుసి స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎస్ ఏ ఐ ఎల్ ) లో 30, అక్టోబర్, 2025న కుదిరిన ఒప్పందం ప్రకారం, ఎగ్జిక్యూటివ్ మరియు నాన్-ఎగ్జిక్యూటివ్ రెగ్యులర్ ఉద్యోగులకు గ్రాట్యూటీ పరిమితిని 20 లక్షల నుంచి 25 లక్షలకు పెంచిన విధంగా సింగరేణి సంస్థలో కూడా అమలు చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ అండ్ తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్, ఐఎన్టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు లు కూడా గురువారం డిమాండ్ చేశారు .

# గ్రామపంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, ప్రశాంత వా తావరణంలో నిర్వహించాలి

ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 4, (ప్రజా జ్యోతి ) : రాష్ట్రం లో మూడు విడుతలు గా జరుగుతున్న గ్రామపంచా యతీ ఎన్నికల సందర్భంగా ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ లతో తెలంగాణ రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి అధ్యక్షతన స మీక్షా సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా రాష్ట్ర డి జిపి మాట్లాడుతూ ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం లో, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని రాష్ట్ర డిజిపి సూచించారు. ఎన్నికల సందర్భంగా చేపట్టవలసిన ఎ న్నికల నియమాలని కచ్చితం గా అమలు చేయాలని సూ చించారు. మహారాష్ట్రతో సరి హద్దు తో ఉన్న నేపథ్యంలో అ క్రమ రవాణా జరగకుండా చె క్పోస్ట్ ద్వారా అడ్డుకోవాలని తెలిపారు. మతపరమైన సమ స్యలు, శాంతిభద్రతల సమస్య లు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ము ఖ్యంగా సమస్యాత్మక ప్రాంతా ల లో ఎక్కువ పోలీస్ సిబ్బంది ని ఏర్పాటు చేసి పర్య వేక్షించా లన్నారు. ఎన్నికల విధులలో సాయిద సిబ్బందిని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలలో సమస్యలను సృ ష్టించే వారిని బైండోవర్ చేస్తూ ఉండాలి అన్నారు, ప్రజలలో న మ్మకం పెంచేందుకు, ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు విని యోగించుకునేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలలో పోలీసులు పట్ల ధైర్యం నింపా లన్నారు. సున్నితమైన ప్రాంతా లలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలలో పోలీసులు పట్ల న మ్మక పెంచాలి అని తెలిపారు. జిల్లావ్యాప్తంగా తట్టి పోలీస్ యాక్ట్ అమలు చేయాలని తె లిపారు. గ్రామాలను సందర్శి స్తూ ఎన్నికలపై ప్రజలకు అవ గాహన కల్పించాలని అలాంటి అవాంఛనీయ సంఘటన చో టు చేసుకోకుండా పర్యవేక్షిం చాలి అని తెలిపారు. ఎన్నికల పూర్తయిన సందర్భంగా విజ యోత్సవ ర్యాలీలు జరగకుం డా పర్యవేక్షించాలి అన్నారు. విలేజ్ పోలీస్ అధికారులు గ్రా మాలను సందర్శిస్తూ సమాచా ర వ్యవస్థను పటిష్టం చేయా లన్నారు. విడిసి ఆలాగడాల ను అరికట్టాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ సమయం లో ఇలాంటి శాంతిభద్రతల




సమస్యలు సమస్యలు తలెత్త కుండా రూట్ మొబైల్ లను ఏ ర్పాటు చేయాలన్నారు. మహా రాష్ట్ర తో సరిహద్దుతో ఉన్నం దున చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి, మద్యం అక్రమ రవాణా లను అడ్డుకోవాలన్నారు. గ్రా మాలలో ఎన్నికలు నిర్వహిం చకుండా వేలం పాటలు వేసే వారిపై చర్యలు చేపట్టాలన్నా రు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల ఎక్కువ సిబ్బందిని కేటా యిం చాలని తెలిపారు. ఎన్నికలలో ఇబ్బందులు కలిగించే వారిని బైండోవర్ చేస్తూ కట్టడి చేయా లన్నారు. సెల్ఫోన్ నెట్వర్క్ లే ని సందర్భంలో విహెచ్ఎఫ్ సె ట్ ద్వారా కమ్యూనికేషన్ వ్య వస్థను నిర్మించాలని తెలిపా రు. పోలీస్ స్టేషన్ల వారిగా స మాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని గ్రామాలలో జరుగు తున్న విషయాలను తెలుసు కోవాలని తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో పె ట్రోలింగ్ చేస్తూ ఉండాలని తెలి పారు. పోలీసు సిబ్బంది ప్రత్య క్ష పరోక్ష రాజకీయాలకు దూరం గా ఉండాలని, ఎన్నికలు ప్రభా వితం చేసేలా ఎలాంటి చర్యలు చేపట్టకూడదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు మల్టీ జోన్ వన్ ఐజి ఎస్ చం ద్రశేఖర్ రెడ్డి, ఐజి పి%డ% ఎల్ ఎం రమేష్, ఆదిలాబాద్ జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్, నిర్మల్ ఎ స్పీ జానకి షర్మిల, ఆసి ఫాబా ద్ జిల్లా ఎస్పీ నితికా పంత్, మంచిర్యాల్ ఎసిపి ఎగ్గడి భా స్కర్, అదనపు ఎస్పీలు కాజల్ సింగ్, బి సురేందర్ రావు, ఏఎ స్పి చిత్తరంజన్, పి మౌనిక, డీ ఎస్పీలు వహీదుద్దీన్, వెంకటే శ్వర్, పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి ఉమ్మడి జిల్లా అధి కారులు సిఐలు సిబ్బంది పాల్గొ న్నారు.



# పట్టణంలో ఆకస్మికంగా వాహ నాల తనిఖీలు

**అనుమానస్పద వ్యక్తులపై ద ర్యాప్తు**

ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 4, (ప్రజా జ్యోతి): రైల్వే స్టేషన్, బస్టాండ్, ఠాకూర్ హోటల్ వద్ద ఆదిలాబాద్ వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించా రు.ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వన్ టౌ న్ సిఐ బి సునీల్ కుమార్ ఆ ధ్వర్యంలో ఆకస్మికంగా వాహన తనిఖీలు నిర్వహించారు. అ నుమానస్పదంగా ఉన్న వ్యక్తు లపై ఆరా తీశారు. అదేవిధంగా పట్టణంలో ఉన్న పలు లాడ్జిల పై తనిఖీలను నిర్వహించారు.

# ఇంధన్ పల్లి చెక్పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేసిన డిసిపి

జన్నారం,డిసెంబర్4(ప్రజాజ్యోతి): స్థానిక ఎన్నికల దృష్ట్యా జన్నారం మండలంలోని ఇంధన్ పల్లి గ్రామ సమీపాన ఏర్పాటు చేసిన జిల్లా సరిహద్దు చెక్పోస్ట్ వద్ద గురువారం సాయంత్రం మంచిర్యాల డిసిపి ఎగిడి భాస్కర్ వాహనాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర జిల్లాల నుంచి వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు . మద్యం నగదు పై ప్రత్యేక నిగా ఉంచాలన్నారు. ఎలాంటి అనుమానాలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మండల సరిహద్దు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో సీఐ రమణమూర్తి, ఏఎస్ఐ శ్రీనివాస్, మండల ఆర్ఐ గంగరాజా, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు టౌన్ ప్రెసిడెంట్ అబ్దుల్ ముబీన్, సెక్రటరీ జావిద్ మాల్నాస్

డిసెంబర్ 4, సిర్పూర్(టి)నియో జకవర్గ ప్రజా జ్యోతి ప్రతినిధి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలంలో 3వ విడత స్థానిక సంస్థల ఎన్నిక ల్లో భాగంగా ఏఐఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు కాగజ్నగర్ టౌన్ ప్రెసిడెంట్ అబ్దుల్ ముబీన్, సెక్రటరీ జావిద్ మల్నాస్ లతో కలసి కోసిని గ్రామపంచాయతీ పరిధిలోని దాడా నగర్ 8వ వార్డ్ అభ్యర్థిగా తాజ్ ఉన్నిసా బేగం నామినేషన్ పత్రం దాఖలుచేశారు అనంతరం వారు మాట్లాడుతూ... కోసిని గ్రామపంచాయతీ పరిధి లోని దాడానగర్ 8వ వార్డ్ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంత రం కృషి చేస్తామని అన్నారు.వార్డ్ అభివృద్ధే తమ ముఖ్య లక్ష్యమని అన్నారు. వార్డులో విధి దీపాల ఏర్పాటు విద్య వైద్య బలపేతం రైతులు మహిళల యువత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తా మనిఅన్నారు. తాగునీటి సమస్య లేకుండా చూస్తానని అన్నారు. వార్డ్ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజ లతో కలిసి సలహాలు సూచనలు తీసుకొని ముందుకు సాగుతామ ని అన్నారు.8 వార్డ్ మెంబర్ గా అత్యధిక ఓట్లతో గెలిపించి అభివృద్ధిలో మరో మెట్టు పైకి తీసుకు వెళ్లే అవకాశం ఇవ్వాలని కోరారు. వార్డ్ మెంబర్గా గెలిపించి అవకాశం కల్పిస్తే నిరంతరం వార్డు ప్రజలకు అండగా ఉండి అభివృద్ధి తోపాటు అన్నిరకాల సేవ కార్యక్ర మాలు చేస్తూ ఎలాంటి సమస్య లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.





# ఆర్కెపి పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 04( ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కె ఫోర్ గడ్డలో ఉన్న బేరాక ప్రార్థన మందిరంలో, ఆర్కెపి పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ భరత్, పాస్టర్ టీ. కీర్తి కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రిస్మస్ సందేశాన్ని బోధిస్తూ యేసు క్రీస్తు ప్రేమకు ప్రతిరూపమని, ఆయన ప్రేమతో ప్రపంచాన్ని జయించాడని అన్నారు.సమాజం శాంతి, ఐక్యత పట్ల దోహదపడాలంటే క్రీస్తు ప్రేమ, సేవాస్ఫూర్తి, మానవత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. ఇతరులపట్ల స్నేహభావం అవసరమని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్యం, పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం సంఘతరఫున ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, కేక్ కట్ చేసి పరస్పరం తినిపించుకొని క్రిస్మస్ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ వేడుకల్లో ఆర్కెపి పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ టి. ప్రభుదాస్, వైస్ ప్రెసిడెంట్ భీమా సామెల్, సెక్రటరీ టీ. జాషువా, ట్రెజరర్ బి. రవి రఘుఎల్, జాయింట్ సెక్రటరీ రమేష్ పాల్, అడ్వైజర్లు పద్మారావు, ప్రవీణ్, దయాకర్, రమేష్ మార్క్ తదితరులు పాల్గొన్నారు.

# బాలుడి హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 04 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా తిర్యానీ మండలం ఉల్లిపిట్ట గ్రామంలో 2023లో జరిగిన బాలుడి హత్య కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం.వి. రమేష్ బుధవారం తీర్పు వెలువరించారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ నితికా పంత్ వెల్లడించారు. ఉల్లిపిట్ట గ్రామానికి చెందిన అరుణబాయ్ ఫిర్యాదుపై కేసు నమోదైంది.



ఆమె కుమారుడు ఉదయ్ కిరణ్ (8వ తరగతి)ను, ఆమె రెండో కూతురిని వేధిస్తున్న బోర్కుంట తరుణ్‌పై గతంలో హెచ్చరికలు చేసినప్పటికీ అతడు వేధింపులు ఆపలేదని విచారణలో తేలింది. వేధింపులు ఆరాటం కావడంతో కుటుంబ సభ్యులు అమ్మాయిని బంధువుల ఇంటికి పంపినా, తరుణ్ అక్కడకూడా వెళ్లి వేధింపులు కొనసాగించినట్టు తెలిసింది. 2023 జూన్ 1న అరుణబాయ్ ఉపాధి హామీ పనులకు వెళ్లిన సమయంలో, ఇంట్లో నిద్రలో ఉన్న ఉదయ్ కిరణ్‌ను నిందితులు బోర్కుంట తరుణ్ (%ూ%1), దుర్గం నరుణ్‌కుమార్ (%ూ%2) గొంతు నొక్కి హత్య చేసినట్టు దర్యాప్తులో బయటపడింది. కేసును తిర్యానీ ఎస్ఐ రమేష్ నమోదు చేయగా, రెబ్బెన సీఐ అల్లం నరేందర్ దర్యాప్తు పూర్తి చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ జగన్మోహన్‌రావు సాక్ష్యాలను ప్రవేశపెట్టగా, నేరం రుజువై కోర్టు ఇద్దరు నిందితులకు శిక్షలు విధించింది. %ూ%1 తరుణ్‌కు జీవిత ఖైదు, రూ.28,000 జరిమానా %ూ%2 నరుణ్‌కుమార్‌కు జీవిత ఖైదు, రూ.26,000 జరిమానా విధించారు. కేసు నిబద్ధంగా పర్యవేక్షించిన తిర్యానీ ఎస్ఐ వెంకటేష్, రెబ్బెన సీఐ సంజయ్, ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ రామ్‌సింగ్‌లను ఎస్పీ నితికా పంత్ అభినందించారు.

# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద ఎంతమందికైనా ఆర్థిక సాయం అందిస్తాం

**మంచిర్యాల ,04,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సివిల్ సర్వీసెస్ మెయిన్స్, ఇంటర్వ్యూ లకు ఎంతమంది ఎంపికైనా ఆర్థిక సహాయం అందిస్తాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం సాయంత్రం ఆయన ప్రజా భవన్ లో యూపీఎస్సీ ఇంటర్వ్యూకు ఎంపికైన 50 మందికి చెక్కులు అందించిన అనంతరం మాట్లాడారు. సివిల్ సర్వీసుల్లో విజయం సాధించి రాష్ట్రానికి, దేశానికి సేవ చేయాలని తపిస్తున్న అందరికీ అభినందనలని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రం నుంచి ఎంత మంది ఎక్కువ ఎంపిక అయితే రాష్ట్రానికి అంత మంచిదని భావించి ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. అపారమైన మేధస్సు ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఎంపిక కాలేకపోతున్నారన్న సమాచారం తెలుసుకొని ఆ ఇబ్బందులు తీర్చేందుకు సింగరేణి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకాన్ని తీసుకువచ్చామని డిప్యూటీ సీఎం వివరించారు. మెయిన్స్ కు ఎంపికైన వారికి లక్ష రూపాయలు ఆ తర్వాత ఇంటర్వ్యూకు ఎంపికైన వారికి లక్ష రూపాయల ఆర్థిక సాయంతో పాటు ఢిల్లీలో వసతి సౌకర్యం కల్పిస్తున్నట్టు వివరించారు. ఔత్సాహికులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తే పుస్తకాలు, ప్రయాణం, కోచింగ్ వంటి అవసరాలకు ఉపయోగపడుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావించి ఈ పథకాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. మొదటిసారి 140 మంది మెయిన్స్ కు ఎంపిక కాగా అందులో 20 మంది ఇంటర్వ్యూకు ఎంపికయ్యారని వివరించారు. వారికి రెండు దశల్లోనూ లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించామని అన్నారు. గత సంవత్సరం 20 మంది ఇంటర్వ్యూ కు వెళ్లగా అందులో ఏడుగురు సివిల్ సర్వీసెస్ కు ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. ఏడుగురికి సీఎం రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ శుభాకాంక్షలు తెలియజేస్తుందని అన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువమంది సుమారు 202 మంది మెయిన్స్ కు ఎంపిక కాగా అందులో 50 మంది ఇంటర్వ్యూకు ఎంపికయ్యారని తెలిపారు. గత సంవత్సరం 20 మంది ఇంటర్వ్యూకు ఎంపిక కాగా ఈసారి



50 మంది ఇంటర్వ్యూకు ఎంపిక కావడం అభినందనీయమని వచ్చేసారి ఈ సంఖ్య 100కు దాటి వెళ్లాలని అన్నారు. మెయిన్స్ కు ఎంపికైన 50 మందికి రొటీన్ గా చెక్కులు అందజేయవచ్చు కానీ వారి అభిప్రాయా లు తెలుసుకొని భవిష్యత్తులో మరింతగా ఈ పథకాన్ని తీర్చిదిద్దేందుకు వారి అభిప్రా యాలు తెలుసుకోవాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఇంటరాక్షన్ కార్యక్రమం ఏర్పాటు చేశాం దీని ద్వారా ఎంతో మందికి ఇన్స్పిరేషన్ ఉంటుందని డిప్యూటీ సీఎం వివరించారు. ఇంటర్వ్యూకు వెళ్లే 50 మంది విజయం సాధించాలని వారు రాష్ట్రానికి ఎంపిక అయితే మంచిది, లేదంటే దేశంలో ఏ రాష్ట్రంలో సేవలు అందించిన వారు వారి తల్లిదండ్రులతో పాటు రాష్ట్రం పైన ప్రేమ చూపే అవకాశం ఉంటుందని వారి ఆలోచనలు రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడతాయని భావిస్తున్నట్టు తెలిపారు. కోట్లాది మంది ప్రజలు చెల్లించిన పన్నుల నుంచి మీకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకంగా లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తుంది మీరు స్థిరపడిన తర్వాత మిమ్ములను పెంచి పోషించిన తల్లిదండ్రుల పట్ల ఎంత బాధ్యతగా ఉంటారో సమాజం పట్ల అంతే బాధ్యతగా ఉండాలని డిప్యూటీ సీఎం కోరారు. సివిల్ సర్వీసెస్ కు ఎంపికైన తర్వాత ఆఫీసులకు వెళ్లే ప్రతిరోజు మీ సంతకం లక్షలాది మంది జీవితాల్లో మార్పు తీసుకురావాలన్న ఆలోచనతో పనిచేయాలని డిప్యూటీ సీఎం కోరారు. మెయిన్స్ కు ఎంపికైన అభ్యర్థులు త్వరితగతిన కోచింగ్ సెంటర్లకు వెళ్లి మంచి శిక్షణ తీసుకోవాలని సమయం తక్కువగా ఉన్నందున అశ్రద్ధ చేయవద్దని తెలిపారు.

# చోర్పల్లి సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ బలపరిచిన కమ్మరి మంజుల%-%పెంటయ్య నామినేషన్

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 04 ప్రజా జ్యోతి:** చోర్పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కమ్మరి మంజుల%-%పెంటయ్య బుధవారం బూరుగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కేంద్రంలో నామినేషన్ దాఖలు చేశారు. మాజీ ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిట్ల నారాయణ ఆధ్వర్యంలో వార్డు అభ్యర్థులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు.దఈ సందర్భంగా కమ్మరి మంజుల%-%పెంటయ్య మాట్లాడుతూ, ఈ అవకాశాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా డీసీసీ అధ్యక్షులు ఆత్రం సుగుణక్క, మాజీ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, పార్టీ సీనియర్ నాయకులు బాలేష్ గౌడ్, మండల అధ్యక్షులు మసదే చరణ్‌తో పాటు గ్రామ పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తదుపరి మాజీ ఉప సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చిట్ల నారాయణ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు సమర్థంగా చేరేలా కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, గ్రామ పెద్దలు, మహిళలు, యువత కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కమ్మరి మంజుల%-%పెంటయ్యకు మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు.



# అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న అధికారులు

మంచిర్యాల, 4, డిసెంబర్ ( ప్రజా జ్యోతి): సర్పంచి ఎన్నికల సందర్భంగా అధికారులు అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారని ఎమ్మెల్యే అండదండలతో అతి ఉత్సాహం ప్రదర్శించి, విత్ డ్రా సమయం ముగిసిన తర్వాత మా పార్టీ అభ్యర్థి నామినేషన్ విత్ డ్రా చేయడానికి సహకరించారని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆరోపించారు. ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించిన దండేపల్లి ఎస్పై ఎన్నికల అధికారి (ఆర్ ఒ) లను వెంటనే విధుల నుంచి తొలగించాలన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు గారు మాట్లాడుతూ, దండేపల్లి మండలం పాత మామిడిపల్లి గ్రామ సర్పంచ్ గా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవిని, కాంగ్రెస్ పార్టీ నాయకుల అండదండలతో, ప్రోత్సాహంతో దండేపల్లి మండల ఎస్.ఐ ఎన్నికల ఉపసంహరణ సమయం ముగిసిన తర్వాత 4:20 ని.లకు ఎన్నికల కార్యాలయం లోని వెనక డోర్ తీసి మాధవి వేసిన నామినేషన్ ని విత్ డ్రా చేపించే ప్రయత్నం చేశారని అన్నారు. ఆ సమయానికి మా పార్టీ తరఫున బలపరిచిన అభ్యర్థుల విత్ డ్రా చేపించడం కొరకు ఎన్నికల సమయం ముగియడానికి ముందు నుండే లోపల ఉన్న మా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఈ విషయాన్ని గమనించి మీరు ఎన్నికల కోడ్ ని ఉల్లంఘిస్తున్నారు ఇది సరైన పద్ధతి కాదని మా నాయకులు ప్రశ్నించగా,మా నాయకులను



భయభ్రాంతులకు గురి చేసే విధంగా భయభ్రాంతులకు గురి చేయగా,ఈ విషయంపై న మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు 4:38 ని.లకు తాను ఫోన్ చేసి మాట్లాడగా, వారు నాకు చెప్పిన మాట మూడు గంటల లోని వారు విత్ డ్రా కి వచ్చారని మళ్లీ వెరిఫికేషన్ కోసం పిలిచారని నాకు మెసేజ్ ద్వారా తెలపారన్నారు. పత్రికల వారికి, ఎన్నికల కమిషన్, అలాగే అధికారులకు కంప్లైంట్ చేస్తున్నామని, పూర్తి ఆధారాలు తమ దగ్గర ఉన్నాయని చెప్పిన తర్వాత మళ్లీ 5:04 గం.లకు తాను కలెక్టర్ కి మళ్ళీ ఫోన్ చేయగా,ఆ నామినేషన్ విత్ డ్రా ని ఆమోదించలేదని తెలిపారన్నారు. అధికార పార్టీకి పూర్తి మద్దతుగా నిలుస్తూ అలాగే ఎన్నికల కోడ్ ను, ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కిన ఎస్పై ని ఎన్నికల అధికారి (ఆర్ ఒ) ని వెంటనే వారి విధులనుండి సస్పెండ్ చేయాలని నడిపెల్లి దివాకర్ రావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, టీబీజీకే ఎస్ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# గంగాపూర్ క్లస్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి పిర్యాదు



చింతలమానేపల్లి:డిసెంబర్ 04,(ప్రజాజ్యోతి). కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమనేపల్లి మండలం కోర్సిని గ్రామం ఎస్టీ రిజర్వేషన్ స్థానంలోబీసీ అభ్యర్థి,మహేశ్వరిఎస్టీ కుల ధ్రువీకరణ పత్రం తో నామినేషన్ వేశారని,ఆమె బీసీ వర్గానికి చెందినది సాయినాథ్ తెలిపారు.ఇట్టి విషయం పై సబ్ కలెక్టర్ కు,గంగాపూర్ క్లస్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి పిర్యాదు చేశానని,కోర్సిని సర్పంచ్ గా ,ఒక అభ్యర్థి ఫీల్డ్ అసిస్టెంట్ గావిధులు నిరహిస్తున్నారని, రాజీనామా చేయకుండా నామినేషన్.వేశారని,ఎస్టీ నకిలీ పత్రం తో మహేశ్వరి సర్పంచ్ గా నామినేషన్ వేశారని దరఖాస్తులను పరిశీలించి తిరస్కరించాలని, అన్ని ఆధారాలున్నాయని అన్నారు.జిల్లా కలెక్టర్ ఎన్నికలు సమర్థవంతగా విధులు నిర్వహించాలని ఆదేశాలుఉన్నా,అధికారులు నిర్లక్ష్యం వహించారని నామినేషన్ వేసిన కోర్సిని సర్పంచ్ సిడెం సాయినాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. రిటర్నింగ్ అధికారి ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తానని,ఇంకా ఫైనల్ సర్పంచ్ జాబితాఉన్నత అధికారులు పరిశీలనజరిపిన పిదప జాబితా వెల్లడిస్తానని,రిటర్నింగ్ గంగాపూర్ క్ల స్టర్ అధికారి పేర్కొన్నారని అన్నారు.

# గర్మిల్ల శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సప్తశక్తి సంఘం-మాతృ సమ్మేళనం

మంచిర్యాల ,04,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) : మంచిర్యాల పట్టణం లోని గర్మిల్ల ,ఓవర్ బ్రిడ్జి దగ్గర గల శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సప్తశక్తి సంఘం మాతృ సమ్మేళనం కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు . రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శత జయంతి ఉత్సవాల సందర్భంగా మధ్యాహ్నం 2 నుంచి 6:30 వరకు సప్తశక్తి సంఘం సమ్మేళనం(మాతృ సమ్మేళనం) ఏర్పాటు చేశారు . ఈ మాతృ సమ్మేళనంలో పర్యావరణం , కుటుంబ ప్రబోధన్ నారీశక్తి యోగధాన్ అంశాలను వివరించారు . ఆర్ఎస్ఎస్ స్థాపించబడి నేటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఈ మాతృ సమ్మేళనాలు నిర్వహించ డం జరుగుతుందని ,వ్యక్తి నిర్మాణమే లక్ష్యంగా హిందూ సమాజ సంఘటితమే ధ్యేయంగా ప్రతి వ్యక్తిని ప్రతి కుటుంబాన్ని చేరుకోవాలని




ప్రయత్నంలో భాగంగా ఈ మాతృ సమ్మేళనాలు నిర్వహించకోవడం జరుగుతుందని పాఠశాల శ్రీ సరస్వతీ శిశు మందిర్ సంయోజక్, సప్తశక్తి సంఘం సభ్యులు తెలిపారు. పాఠశాలలో విద్యాబుద్ధు లతో పాటు ఇంట్లో తల్లి వద్ద మంచి అలవాట్లు సదాచారం సాంప్రదాయాలు అలవర్చు కుంటూ ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దబడి గొప్ప సమాజ నిర్మాణం జరుగు తుందనే లక్ష్యంగా ఈ మాతృ సమ్మేళనాలు నిర్వహించడమన్నారు .

## ఇన్చార్జి ఎంఈఓగా బాధ్యత లు స్వీకరించిన జడ్పీహెచ్ఎస్ సిర్పూర్(టి)కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సిహెచ్ సదాశివుడు

సిర్పూర్(టి)నియోజకవర్గం డిసెంబర్ 4, ప్రజా జ్యోతి ప్రతినిధి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండల కేంద్రంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ సదాశివుడు ఈరోజు సిర్పూర్(టి) మండల ఇన్చార్జి విద్యాధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించారు.వారిని ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికురాలు కాంతమ్మ శాలువాలతో ఘనంగా సన్మానిం చారు.అనంతరం ఎంఈఓ సదాశివుడు మాట్లాడుతూ..జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఎంఈఓగా





పదవి బాధ్యతలు స్వీకరించానని అన్నారు పారదర్శ కతతో జవాబుదారీతనంగా సేవ లుఅందిస్తూ మండల ఉపాధ్యా యులకు నిరంతరం అందుబాటు లో ఉండి విద్యాభివృద్ధి కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన చేయాలని, మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనం అందేటట్లు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సిబ్బంది ఎంఆర్సిలు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన కార్మికులాలు కాంతమ్మ పాల్గొన్నారు.

# సమన్వయంతో పని చేయాలని అధికారులకు కలెక్టర్ సూచనలు



ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 4 ప్రజా జ్యోతి: పంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో ఎన్నికల సాధారణ పరిశీలకుడు శ్రీనివాస్ లో సమక్షంలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నియమిత నోడల్ అధికారులు, జోనల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సర్పంచ్ మరియు వార్డు సభ్యుల స్థానాలకు మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకూడదని, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, సిబ్బంది నియామకం, రవాణా, భద్రత వంటి అంశాల్లో పూర్తి సమన్వయం అవసరమని సూచించారు. ప్రతీ దశలో నిర్ణీత మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు

## విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన సీఎండీ ఎన్.బలరామ్

మంచిర్యాల ,04,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) : సింగరేణిలో విజిలెన్స్ అవగాహన పారదర్శకతకు ప్రతిబింబం. సింగరేణి సంస్థలో ఇటీవల నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాలపై రూపొందించిన ప్రత్యేక సంచికను గురువారం హైదరాబాద్లోని




సింగరేణి భవన్లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎండీ ఎన్.బలరామ్, డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పొట్రు, ఈడీ (కోల్ మూవ్మెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న, ఈడీ (ఎస్టీపీపీ) చిరంజీవి, జీఎం (కోఆర్డినేషన్) టి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోశయ్య సేవలు చిరస్మరణీయం

.... కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్, 4 డిసెంబర్, ప్రజా జ్యోతి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసిన కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా యువజన క్రీడ సేవల అధికారి హనుమంత్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఇతర అధికారులతో కలిసి హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్రాన్ని వినూత్న



సంస్కరణలతో అభివృద్ధి చేశారని తెలిపారు. అనంతరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పని చేసి విశిష్ట సేవలు అందించారని, రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని, రోశయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గుణాత్మక విద్య ను అందించాలి







**ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 4, (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్య సిస్తున్న విద్యార్థులకు గుణా త్మక విద్యను అందించాలని ఉ ట్నూర్ సమగ్ర గిరిజన అభివృ ద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఇం చార్జ్ యువరాజ్ మర్మాట్ అ న్నారు. గురువారం ఆసిఫాబా ద్ జిల్లా జైనూర్ మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల (బా లికలు) రాశిమెట్ట గిరిజన గు రుకులం కళాశాల భూశిమెట్ట ను సందర్శించి రిజిస్టర్లు, తరగ తిగదులు, ఆశ్రమ పాఠశాలల ను మధ్యాహ్న భోజనం నాణ్య త, పరిసరాలను పరిశీలించా రు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అ ధికారి మాట్లాడుతూ విద్యారం గ బలోపేతం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుంద ని, ప్రభుత్వ పాఠశాలలు, సం క్షేమ వసతి గృహాలలో విద్యా ర్థులకు అవసరమైన సౌకర్యా లు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు నా ణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక వి లువలు గల ఆహారాన్ని అందిం చాలని, విద్యార్థులకు అవసర మైన ఐరన్, సి విటమిన్ టా బ్లె ట్లను అందించాలని, వారి ఆరో గ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించా లని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు వంద శాతం ఉత్తీ ర్ణత పొందే విదంగా చూడాలని ఉపాధ్యాయులకి ఆదేశించా రు. సబ్జెక్టుల వారీగా విద్యార్థు లకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలని తెలిపారు. దోమల వలన వ్యాపించే డెం గ్యూ, మలేరియా వంటి వ్యా ధులు ప్రబలకుండా జాగ్రత్త చ ర్యలు తీసుకోవాలని, వసతి గృహ పరిసరాలలో నిత్యం పా రిశుధ్య కార్యక్రమాలు చేపట్టా లని తెలిపారు. చలి తీవ్రత ఎ క్కువ ఉండడం వలన విద్యా ర్థులకు ఉదయం స్నానానికి వేడి నీళ్లు అందుబాటులో ఉం దే విధంగా చూడాలని ఉపా ధ్యాయులకు సూచించారు. ప్రతిరోజు వంటశాల, స్టోర్ రూ మ్, త్రాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్ర త్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల అభ్యాసన సామ ర్థ్యాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపా ధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు జెఈఈ, నీట్ కు ప్రిపేర్ అయ్యేవారికి తగిన సల హాలు బోదించారు. ఆర్ ఓ ప్లాంట్ వాటర్ చెక్ చేసి రిపేర్ చేయాలని సంబంధిత ఎ ఈ కి ఆదేశించారు. బిసిమెట్ట కళాశా లలో కాంపౌండ్ వాల్ , ఆర్ ఓ ప్లాంట్ రిపేర్ చేయాలని ఎఈ అన్నారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ లో ప్రయాణికులకు(టి) చాయి సరఫరా చేసినజమా ఉర్దూ ఫౌండేషన్ అధ్యక్షులు రెహేమాన్ జామా

**డిసెంబర్ 4,సిర్పూర్(టి) నియోజ కవర్గం ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ రైల్వే స్టేషన్లో ప్రయాణికులకు జామా ఉర్దూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థ సభ్యులతో కలిసి చాయి (టి) సరఫరా చేసిన జామా ఉర్దూ ఫౌండేషన్ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ జామా కాగజ్నగర్ రైల్వే స్టేషన్ లో సుదూర ప్రాంతాల నుండి వివిధ రాష్ట్రాలకు వెళ్లడా నికి రైళ్ల కొరకు గంటల తరబడి వేచి చూస్తున్న ప్రయాణికులు తీవ్రమైన చలిలో ఇబ్బంది పడు తున్న సందర్భంలో వారిని చూసి చలించిపోయి ఏదో ఒక విధంగా సేవ చేయాలనే ఉద్దేశంతో తన సొంత ఖర్చులతో ప్రయాణికులు అందరినీ(టి) చాయ్ త్రాగించిన జామాఉర్దూ ఫౌండేషన్ అధ్యక్షు లు అబ్దుల్ రహేమాన్ జామా, అనంతరం వారు మాట్లాడుతూ... కాగజ్ నగర్ పట్టణంలో ప్రజలకు ఏదో ఒక విధంగా తనకు తోచిన సహాయ సహకారాలు అందిస్తూ మానవ త్వంతో సేవా కార్యక్రమా లకు పూనుకుంటున్నానని అన్నారు.అందులో భాగంగానే రైల్వే స్టేషన్లో వివిధ రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని(టి)చాయ్ అందించ డం జరిగిందని భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్ర మంలో జామా ఉర్దూ ఫౌండేషన్ అధ్యక్షులు అబ్దుల్ రహేమాన్ జామా, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.


## జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం..

- పురాణం సతీష్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ.



**చెన్నూర్ డిసెంబర్ 04,(ప్రజాజ్యోతి):** పుట్టిన ఊరికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించే విధంగా గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకే తన సతీమణిని కోటపల్లి గ్రామ సర్పంచ్ భరిలో ఉంచుతున్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్ గురువారం రోజున ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో సంబంధం లేకుండా గ్రామ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని, గెలిచిన ఆరు నెలల్లోనే గ్రామంలో మినీ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలకు, ప్రభుత్వ ఆసుపత్రికి విద్యుత్తు సరఫరా చేయడంతో పాటు ప్రతీ నెల 9లక్షల మేర గ్రామానికి నిధులు సమకూర్చే విధంగా కార్యాచరణ రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే గ్రామంలో రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేసానని, 25లక్షల రూపాయల సొంత ఖర్చులతో గ్రామంలోని విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న వారి కోసం గ్రంథాలయం ఏర్పాటు చేసానని, ప్రజలు అవకాశం ఇచ్చి తన భార్యను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలోని ప్రతీ ఇంటికీ పెద్ద కొడుకుగా వ్యవహరిస్తూ వారి కష్టాల్లో పాలు పంచుకుంటానని, గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడంతో పాటు జాతీయ స్థాయిలో నిర్మల పురస్కారం లభించేలా కృషి చేసి జన్మభూమి రుణాన్ని కొంతైనా తీర్చుకుంటానని పురాణం సతీష్ కుమార్ తెలిపారు.

## పోలీస్ గెస్ట్ హౌస్ ను పునః ని ర్మాణం ను ప్రారంభించిన రా ష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి





**సిబ్బంది అందరికీ ఉపయోగ కరంగా నిర్మించినందుకు అభి నందనలు**

**సాదరంగా జిల్లాకు ఆహ్వానిం చి, ఆహ్వానం పలికిన ఉమ్మడి జిల్లా ఎస్పీలు**

**రాష్ట్ర డిజిపికి గౌరవ వందనం చేసిన జిల్లా పోలీసు సిబ్బంది**

**ప్రాంగణంలో మొక్కను నాటి, గెస్ట్ హౌస్ పరిసరాలను పరి శీ లించిన రాష్ట్ర డిజిపి**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 4, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాకు వచ్చిన రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి ఐపిఎస్ కి ఉమ్మడి ఆదిలాబా ద్ జిల్లాకు చెందిన ఎస్పీలు సాదరంగా పూల మొక్క అంద జేసి జిల్లాకు ఆహ్వానించారు. జిల్లా సాయుధ పోలీసు సిబ్బం దిచే గౌరవ వందనాన్ని సమ ర్పించి రాష్ట్ర డిజిపికి ఆహ్వా నం పలికారు. వివిధ సందర్భా లలో జిల్లా కేంద్రానికి వచ్చిన అధికారులకు, సిబ్బందికి వస తిగృహంగా ఉండేటువంటి పో లీసు గెస్ట్ హౌస్ ను గురువారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి ఐపిఎస్ పునః నిర్మాణం ప్రారంభం చేశా రు. ప్రాంగణం మొత్తం పరిశీ లించి పోలీస్ గెస్ట్ హౌస్ ను స క్రమంగా నిర్వహించాలని సూ చించారు. జిల్లా పోలీస్ సిబ్బం దికి అధికారులకు ఉపయోగ పడేలా దీనిని నిర్మించినందుకు అభినందనలు తెలియజేశారు. గెస్ట్ హౌస్ ప్రాంగణం లో రాష్ట్ర డిజిపి, ఐజీలు, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ మొక్కలు నాటి ప చ్చదనాన్ని పెంపొందించాల న్నారు. ఈ కార్యక్రమంలో మల్టీ జోన్ వన్ ఐజి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, ఐజి పి%ద%ఎల్ ఎం రమేష్, అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల, ఆసిఫాబాద్ జిల్లా ఎ స్పీ నితికా పంత్, మంచిర్యాల్ ఎసిపి ఎగ్గడి భాస్కర్, అదన పు ఎస్పీలు కాజల్ సింగ్, బి సురేందర్ రావు, ఏఎస్పి చిత్త రంజన్, పి మౌనిక, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి ఉమ్మడి జిల్లా అధికారులు సిఐలు సిబ్బంది పాల్గొన్నారు.



## ఉట్నూర్ లో బ్రీఫింగ్ హాల్ ప్రా రంభించిన రాష్ట్ర డిజిపి బి శివ ధర్ రెడ్డి

**ఉట్నూరు, డిసెంబర్ 4, (ప్రజా జ్యోతి) :** సిబ్బంది విధులలో ఉన్నతాధి కారుల ఆదేశాలు పాటించేందు కు నూతనంగా ఉట్నూర్ డి ఎ స్పి కార్యాలయం లో నిర్మించిన బ్రీఫింగ్ హాల్, క్లాసు రూమ్ ను తెలంగాణ రాష్ట్ర డిజిపి బి శివ ధర్ రెడ్డి ఐపీఎస్ గురువారం సాయంత్రం ప్రారంభించారు. ముఖ్యంగా సిబ్బందికి శిక్షణ తరగతులను ఏర్పాటు చేయ డంలో పూర్తి సౌకర్యాలతో నూ తన భవనాన్ని ప్రారంభిస్తున్న ట్లు తెలిపారు. ఉట్నూర్ సబ్ డివిజనల్ పోలీస్ సిబ్బందికి శి క్షణ సమయంలో ఈ భవనం ఎంతగానో ఉపయోగ పడ నుంది. పరిసరాలను పరిశీలిం చి పరిశుభ్రతతో ఉంచు కోవా లని తెలిపారు. ఉట్నూర్ సబ్ డివిజనల్ కార్యాలయంలో నూతనంగా ప్రారంభించబడిన అమరవీరుల పేరుతో నిర్మించ బడిన బ్యారక్ ను పరిశీలించి సిబ్బందితో సమస్యలపై ఆరా తీశారు. ఎలాంటి సమస్యలు న్నా పరిష్కరిస్తానని హామీ ఇ చ్చారు. సిబ్బంది విధులలో క్ర మశిక్షణ, సమయపాలన తప్ప నిసరిని సూచించారు. విధుల లో ఇలాంటి నిర్లక్ష్యం పాటించ కూడదని, రానున్నది ఎన్నికల సమయమని, ఎన్నికలలో కే టాయించిన విధులను సక్రమం గా నిర్వర్తించాలని సూచించా రు. కార్యాలయాన్ని బ్రీఫింగ్ హాల్ రిబ్బన్ కట్ చేసి ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మల్టీ జో న్ వన్ ఐజి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, ఐజి పి%ద% ఎల్ ఎం రమేష్, అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్, ఏఎస్పి అ డ్మిన్ పి మౌనిక, అధికారులు సిఐలు సిబ్బంది పాల్గొన్నారు.







## మండలంలో వైభవంగా దత్త జయంతి వేడుకలు

**సారంగాపూర్, డిసెంబర్ 04,ప్రజా జ్యోతి:** మండలంలోని ప్యారామూర్, కౌట్ల(బి) గ్రామాలలో దత్త జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్యారామూరులో ముందు రోజు నుంచి పారాయణ చేయడం జరిగింది. ఉదయం నుంచి మహారాజ్ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించరు. తర్వాత ఉట్టి కుండను కొట్టి ప్రసాదాన్ని అందరికీ పంచరు. కౌట్లబి గ్రామంలో ఆలయ పరిసర ప్రదేశాలలో జెండాలు ఎగరవేసి గ్రామంలోని వీధుల గుండా పల్లకి సేవను నిర్వర్తించరు. అనంతరం పాలు గ్రామాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు చుట్టుపక్కల ప్రజలు పాల్గొని విజయవంతం చేసినారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాం లోనే ఆలయాలు అభివృద్ధి

**మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 4, (ప్రజా జ్యోతి):** గ్రామ అభివృద్ధితో పాటు గ్రా మాలలో ఆలయ నిర్మాణాలు ఆధ్యాత్మిక భావనను పెంపొం దిస్తూ గత బిఆర్ఎస్ ప్రభు త్వం ప్రభుత్వ నిధులతో మొ దటిసారి వేలకోట్ల రూపాయల తో ఆలయాల నిర్మాణాలను చేపట్టడం జరిగిందని, మాజీ మంత్రి జోగు రామన్న అన్నా రు.బోరజ్ మండల్ బాలాపూర్ గ్రామంలో నిర్వహించిన దత్త దే వుడి జాతరలో మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొని ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం పల్లకిని ఊపుతూ దత్త సేవలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ గత కె సిఆర్ ప్రభుత్వం లో గ్రామాల లో ఆలయాల అభివృద్ధి తో పాటు ఆధ్యాత్మికతను పెం పొందించుకోవడం జరిగింద న్నారు. గ్రామాలలో చైతన్యవం తంగా కలిసికట్టుగా ఉండేలా ప్రతి ఆలయాల వద్ద షెడ్ల నిర్మా ణంతో పాటు ఆలయాల నిర్మా ణాలను ప్రభుత్వ నిధులతో పూర్తి చేసిన ఘనత కేసిఆర్ దేనని కొనియాడారు. ప్రతి ఒ క్కరూ ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు పోతూ మానసిక దృఢత్వాన్ని పెంపొందించు కోవచ్చు అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో యాదాద్రి ని ర్మాణం తో పాటు ప్రతి గ్రామా లలో దేవాలయాలను నిర్మించ డం జరిగిందన్నారు.

